# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 26 మే, 2025 | పేజీలు : 06


## కురుస్తున్న వర్షం తడుస్తున్న సజ్జలు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాలలో ర ఐతులు పండిస్తున్న సజ్జ పంట కోసి మిషన్ల ద్వారా నూర్పిడి చేసే సమయంలో మండలంలో గత ఐదు రోజుల నుంచి మాటిమాటికి అప్పటికప్పుడే పండుతున్న వర్షం కారణంగార ఐతులు సజ్జపంటను కోయలేని పరిస్థితి ఎదురైంది. దీంతో సజ్జ పంట నిలువునా ఉన్న కర్రపైనే కొన్ని గ్రామాలలో సజ్జలకు లేఖలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సజ్జలకే కాకుండా మండలంలోని కొన్ని గ్రామాలలో నువ్వుల పంట చాలా వరకు దెబ్బతిందని స్థానిక ప్రజలు తెలిపారు. మండలంలో గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వల్ల రైతులు పండిస్తున్న నువ్వులు, సజ్జ పంటలతో పాటు టమాట, వివిధర కాల కూరగాయ పంటలు వర్షం దాటికి దెబ్బతిని రైతులు అనేకంగా నష్టపోవాల్సి వస్తుందని స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు.
బౌద్ధ ఉపాసకుడికి గ్రంథాల అందజేత

# రిజిస్ట్రేషన్‌లు నిలిపి వేసినా ఆగని అక్రమాలు

### నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూముల రిజిస్ట్రేషన్‌లో కొనసాగుతున్న దందా..?



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లను ప్రభుత్వం నిలిపి వేసినట్లు ప్రకటనలు వెలువడినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఈ దందా ఆగడం లేదనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. కొందరు అక్రమార్కులు కొత్త మార్గాలను అన్వేషిస్తూ, రెవెన్యూ అధికారుల అండదండలతో అధిక డబ్బుల వసూళ్లకు పాల్పడుతూ యధావిధిగా రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తున్నట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కాగితాలకే పరిమితమా..?**
గత కొంతకాలంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీకీ చెందిన వందల కోట్ల రూపాయల విలువైన భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్ అవుతున్న విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రభుత్వం స్పందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఆదేశాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, కొందరు వ్యక్తులు స్థానిక అధికారులతో కుమ్మక్కై వేరే రూపంలో రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

**తప్పుడు పత్రాలు సృష్టించి..**
నిజాం షుగర్ ఫ్యాక్టరీకి చెందిన భూములు నేరుగా రిజిస్ట్రేషన్ కాకుండా జీపీఎ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) ద్వారా లేదా ఇతర చట్టపరమైన లొసుగులను ఉపయోగించి భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తుంది. కొన్నిచోట్ల తప్పుడు పత్రాలు సృష్టించి, వాటి ద్వారా లావదేవీలు నిర్వహిస్తున్నట్లు కూడా సమాచారం అందుతోంది. అయితే ఇంత జరుగుతున్నా ఎలాంటి విషయాలు బయటకు పొక్కకుండా రెవెన్యూ అధికారులు, సిబ్బంది జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తుంది.

**ఏజెంట్ల కనుసన్నల్లో అధికారులు...**
నిజాం షుగర్ ఫ్యాక్టరికీ చెందిన భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేసిన అక్రమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో కొందరు ఏజెంట్లు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. రెవెన్యూ అధికారులు ఏజెంట్ల కనుసన్నల్లోనే పనిచేస్తున్నట్లు కనబడుతుంది. రూ. లక్షల్లో డబ్బులు తీసుకొని ఏజెంట్లు తమ భుజాలపై వేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియను పని కానిస్తున్నారు. ఈ ప్రక్రియలో ఏజెంట్లే కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.



ఇటీవల ఎడపల్లికి చెందిన ఓ వ్యక్తి నిజాం షుగర్ ఫ్యాక్టరీకి చెందిన భూమిని ఓ వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు సమాచారం. అయితే ఆ సర్వే నంబర్ గల భూములు రిజిస్ట్రేషన్ నిలిపివేసిన లిస్టులో ఉంది. ఇంకేముంది సదరు వ్యక్తి రంగంలోకి దిగి రెవెన్యూ అధికారులతో తనకున్న సత్సంబందాలతో భూమి కొనుగోలు చేసిన వ్యక్తి వద్ద నుంచి రూ. లక్ష వరకు తీసుకొని ఏకంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభం చేశారు. దీంట్లో ఆ ఏజెంట్ అగ్రభాగం తాను తీసుకొని రెవెన్యూ అధికారులకు కొంత ముట్టచెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు నిలిపివేసిన తరువాత కూడ అక్రమాలు కొనసాగుతుండటంతో జనాలు నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వం యొక్క చర్యలు కేవలం మొక్కుబడిగా ఉన్నాయని, అక్రమార్కులకు మాత్రం లబ్ధి చేకూరుస్తుందని వారు వాపోతున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**ఎమ్మార్వో పై వేటా..?**
**లేక దీర్ఘ కాలిక సెలవా..?**
ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపణలతో ఎడపల్లి తహసీల్దార్ ధన్వాల్‌పై వేటు పడినట్లు తెలుస్తుంది. అతనిపై శాఖ పరమైన చర్యల్లో భాగంగా దీర్ఘకాలిక లీవులో వెళ్లినట్లు సమాచారం. లీవుల గడువు తీరిన తరువాత సదరు ఎమ్మార్వో విధుల్లో చేరుతాడో..? లేక మరో చోటుకి బదిలీ చేస్తారో వేచి చూడాలి మరీ. ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరిచి ఇప్పటికే అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తుందా..? లేక నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లను పూర్తిగా నిలిపి వేస్తుందా..? అక్రమార్కులపై చర్యలు తీసుకుంటుందా..? లేదా..? అనేది వేచి చూడాల్సిందే. ఈ వ్యవహారం రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే.

### అధికారులు అందాల పోటీలలో...
# రైతులు ఇబ్బందులలో...

### ఆర్మూర్‌లోని అవినీతి అదికారుల పేర్లు ఆరెంజ్ బుక్‌లో రాస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** పట్టణ కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల వేలాది మంది రైతుల ధాన్యం గన్ని బ్యాగులలో చెడిపోయిందని అన్నారు. రైతు ప్రభుత్వం కాదు ఇది మోసకారి ప్రభుత్వమని, నిజామాబాద్‌లో నెలరోజుల క్రితమే రైతు మహోత్సవం సభలో కల్లాల్లోనే ధాన్యం కొనాలని రైతులను ఇబ్బంది పెట్టొద్దని మంత్రుల సమక్షంలో చెప్పిన ప్రభుత్వం పెడచెవిన పెట్టడం దుర్మార్గమని రాకేష్‌రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందాల పోటీలకు బదులు వ్యభిచార పోటీలకు తెరతీసిన కాంగ్రెస్ పార్టీ తరుగులేకుండా వడ్లు కొనాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని చోట్ల క్వింటాలుకు సుమారు 13 కిలోల తరుగు తియ్యడం సబబు కాదని అన్నారు. ఆర్మూర్‌లోని కొందరు అధికార పార్టీకి చెందిన నేతలు కబ్జాలు చేస్తున్నారు. ప్రజల సొమ్ము ప్రజలకే చెందాలని ఆర్మూర్ కబ్జాలపైన ముఖ్యమంత్రిని కలిసి వివరించిన, అవసరమైతే గవర్నర్‌ను కూడా కలుస్తానని ఈ సందర్భంగా ఆయన అధికార పార్టీ నేతలను హెచ్చరించారు. అధికారులు అధికార పార్టీ నేతలు ప్రజల సొమ్ము తినే నాయకుల పేర్లు ఆరెంజ్ బుక్‌లో రాస్తున్నానని ఘాటుగా విమర్శించారు. రేవంత్‌రెడ్డి గతంలో కొడంగల్‌లో అవినీతి అధికారుల వీపులు పగులగొడతానని గుర్తుచేస్తు ఆర్మూర్‌లోని అలాంటి పదజాలం నన్ను ఉపయోగించకండని అధికారులను హెచ్చరించారు. కెసిఆర్ పార్టీలో దళిత బిడ్డ రాజయ్యకు ఒక న్యాయం అని, కూతురుకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ ఇటీవల ఆర్మూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అన్నమాటలకు వివరణ ఇస్తు ఎలక్షన్లు ఇంకా మూడేళ్ళు ఉన్నాయని పరోక్షంగా బిజెపి, బిఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుందని సంకేతాలు ఇచ్చారు. కాంగ్రెస్ దేశ ద్రోహ పార్టీ అని, తెలంగాణ పరువు తీసేలా సిఎం మాటలు ఉన్నాయని, ఆయన భాష మార్చుకోవాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సారంగ సందన్న, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధ ఉపాసకుడికి గ్రంథాల అందజేత



**ప్రజాపక్షం / వాంకిడి :** భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బ్రదర్స్ డేను పురస్కరించుకొని ఆదివారం ఆసిఫాబాద్ లుంబిని దీక్ష భూమి మాజీ అధ్యక్షులు గులాబ్ ఉప్రేకు అంబేద్కర్ గ్రంథాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బ్రదర్స్ డే అన్నదమ్ముల మధ్య ప్రేమ, అనురాగాలను పెంపొందించే విధంగా ఆప్యాయంగా ఉండాలని సూచించారు. అంబేద్కర్ గ్రంథాలను పఠించి బంధుత్వాన్ని మరింత బలంగా నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్నదమ్ములు కలిసి ఉంటే ఎంతో బలంగా ఉంటారని, ఆ విశ్వాసాన్ని గులాబ్ నిలుపుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ ముహుల్కర్, కార్యదర్శి పెరుగు ఆత్మారాం, కోశాధికారి దుర్గం తిరుపతి, భారతీయ బౌద్ధ మహాసభ వాంకిడి మండల అధ్యక్షులు జయరాం ఉప్రే, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు శ్యామ్ రావు జి దుర్గే, నాయకులు మున్నా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని పట్టణ ప్రాంతంలో సింగరేణి నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సింగరేణి అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. గోదావరిఖనిలోని ఇల్లందు అతిథి గృహంలో ఆర్‌జి1 జీఎం డి.లలిత్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే పలువురు అధికారులతో చర్చించారు. ప్రధానంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, అంతర్గత రహదారులు, తాగునీటికై రాపిడ్ గ్రావిటి ఫిల్టర్ వాటర్ నిర్మాణ పనులు, జనగామ, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్తు దీపాల ఏర్పాటు గురించి అధికారులతో మాట్లాడారు. మురుగు నీటిని శుభ్రం చేసే ఎస్టీపీల నిర్మాణం, ఖబ్రస్థాన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దీటి బాలరాజ్ , శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబుపై ఆరోపణలు మానుకోవాలి

ప్రజాపక్షం/పాలకుర్తి : కాళేశ్వరం సరస్వతి పుష్కరాల ప్రొటోకాల్ విషయమై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై చేస్తున్న అసత్యపు ఆరోపణలు మానుకోవాలని పెద్దపల్లి డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య అన్నారు. పాలకుర్తిలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటో లేదని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఎంపీ గెలుపులో కీలక పాత్ర వహించిన మంత్రి కృషిని మరిచిపోవడం విచారకమన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పార్టీ శ్రేణులకు మార్గదర్శకుడిగా నిలిచి ఎంపీ గెలుపుకు మంత్రి కీలక పాత్ర వహించారనేది గుర్తుంచుకోవాలన్నారు. మంథని నియోజకవర్గంలో మంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ జడ్పీటీసీ పుట్ట మధు మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. పుట్ట మధు ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో దళితుల పట్ల జరిగిన హత్యా కాండల గురించి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అరుకల సతీష్, మాజీ ఉప సర్పంచి కుమార్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు భూతగడ్డల రమేష్, మాజీ వార్డు సభ్యులు కొమిరే సురేష్, సంపంగి కుమార్, చిలగాని రాజేశం, ఈసారపు శివకుమార్‌లు పాల్గొన్నారు.



## బూటకపు ఎన్‌కౌంటర్లపై నల్లజెండాలతో నిరసన

ప్రజాపక్షం/గోదావరిఖని : మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు బూటకపు ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ ఎన్‌టిపిసి పట్టణంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలన్నారు. 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామంటూ బూటకపు ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులతోపాటు అమాయక గిరిజన, ఆదివాసి ప్రజలను చంపడం అత్యంత దుర్మార్గమైన విషయమన్నారు.

చర్చలు జరిపేందుకు మావోయిస్టులు ముందుకు వస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వారి పట్ల కఠినంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. మావోయిస్టులను హతమార్చిన వారి ఆశయాలు, ఉద్యమాలను అంతం చేయలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, గూడూరు వైకుంఠం, మార్త రాములు, కలవల రాయమల్లు, సురేష్, సునీత, మల్లేష్, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆప్యాయత అనురాగాలకు ప్రతిరూపమే పాఠశాల స్నేహబంధం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ఆప్యాయత అనురాగాలకు ప్రతిరూపమే పాఠశాల స్నేహబంధమని నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 20040 5 విద్యా సంవత్సరం విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలనాటి స్నేహ స్మృతులను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. విద్యార్థులతో సైతం ఉపాధ్యాయులు వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. రక్త సంబంధాల కంటే చిన్ననాడు విద్యను అభ్యసించిన పాఠశాల స్నేహబంధం ఎంతో ఆప్యాయత అనురాగాలతో కూడి ఉంటుందని విద్యార్థులు పేర్కొన్నారు.

పలు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్ననాడు తోటి స్నేహితులతో గడిపిన మధురానుభూతులను మళ్లీ తిరిగి గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులు సరైన బోధన చేసి వారి జీవితానికి ఉన్నత బాటలను నిర్మించాలని ఉపాధ్యాయులను శాలువులతో ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈప్రధానోపాధ్యాయులు రాంకిషన్ రావు,భరత్ కుమార్ మరియు శ్రీనివాస్, జగత్పాల్, లక్ష్మీ నారాయణ, చంద్రమౌళి, గరిగంటిరాజు,ముత్యాలమహేందర్,గుడుగులవిద్యాసాగర్,గుడుగులఉమేష్, మంజుల, కస్తూరి, స్వప్న,అంజలి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/చిగురుమామిడి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999 2000వ పదవ తరగతికి చెందిన దాదాపు 105 మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదిక ఆదివారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని రోజంతా సంతోషంగా ఆడుతూ పాడుతూ గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు, గడిచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు, బిజిబిజీ జీవితంలోనూ అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకుని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తోచిన సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో గురువులు అంతయ్య, రమణయ్య, నారాయణ, మునిప్రసాద్, రాము, పూర్వ విద్యార్థులు గుడికందుల సంపత్, ఆడెపు ఆంజనేయులు, తాజా మాజీ ఉపసర్పంచ్ తోట సతీష్, దుస్స లక్ష్మణ్, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, చింతపూల సంపత్, బొమ్మగాని రాజశేఖర్ గౌడ్, బందెల శ్రీనివాస్, అప్పల వెంకటయ్య, చెప్యాల సంతోష్ కుమార్, మునిగంటి రమేష్, కనపర్తి నరేంద్ర చారి, బండి మల్లేశం, అల్లంకి సంతోష్, మద్ది శ్రీనివాస్, తాటిపల్లి మంగ, వేముల స్వప్న, జరీనా, మంతెన సునీత, రహమత్, రజిత, స్వప్న, శ్వేత, స్వరూప తదితరులున్నారు.

## ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని తిర్మలాపూర్ (పిడి) గ్రామానికి చెందిన బోయపోతుల వనిత ను తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా సోషల్ మీడియా ,ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షురాలుగా నియమించారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచమ్మల వెంకటేష్ ముదిరాజ్ ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శీలం సరస్వతి ముదిరాజ్ నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా బోయపోతుల వనిత మాట్లాడుతూ ,నియోజకవర్గంలోని ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చుటలో తగిన రీతిలో నిర్వర్తిస్తానని ,ముదిరాజ్ మత్స్యకారుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడి మత్స్య కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేస్తానని తెలిపారు .తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు పోచమ్మల వెంకటేష్ ముదిరాజ్ ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శీలం సరస్వతి ముదిరాజ్ లకు ,ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం సభ్యులకు,కుల సంఘం పెద్దలకు బోయ పోతుల వనిత కృతజ్ఞతలు తెలియజేశారు .

## నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ : నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి కార్యవర్గంతో కలిసి కృషి చేస్తానని జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ అన్నారు.జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, అదనపు కలెక్టర్ లత, ఆర్డీఓ మధుసూదన్ లను, ఇతర ఉద్యోగ సంఘం నాయకులను కార్యదర్శి నారాయణ తో పాటు మర్యాదపూర్వకంగా కలిశామని అరుణ తెలిపారు.జగిత్యాలలో ఆదివారం నూతన అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్నా సమస్యలు, న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.మా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వం,జిల్లా కార్యవర్గంతో కలిసి కృషి చేస్తానని అరుణ పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వం, జిల్లాలోని ప్రతి నాల్గవ తరగతి ఉద్యోగులకు ఈ సందర్భంగా అరుణ కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయ శాఖలో పని చేస్తున్న అరుణ గతంలో రాష్ట్ర కమిటీలో 4ఏళ్ళు పని చేయగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీలో కార్యదర్శిగా ముదున్నర ఏళ్ళు పనిచేసి ఉద్యోగుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుని జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. అరుణ, కార్యదర్శి నారాయణ లతో పాటు నూతన కార్యవర్గం ఎన్నిక కావడం పట్ల ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు తదితరులు అభినందనలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో మహిళకు గాయాలు

ప్రజాపక్షం/మల్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యం పేట గ్రామా నికి చెందిన మునిగంటి వజ్రమ్మ అనే మహిళ తన భవనం పైకి ఎక్కి దుస్తులు ఆరేసే క్రమం లో భవనానికి కరెంట్ ఎర్త్ కావడం తో విద్యుత్ ఘాతానికి గురై అరవడం తో ఇంట్లో ఉన్న తన పిల్లలు రక్షించే సమయం లో వజ్రమ్మ స్లాబ్ పై నుండి మెట్ల పైన పడిపోవడం తో కుడి చేయి విరగడం తో ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

## జయంతి ఉత్సవాల ముడుపుల ఆదాయం రూపాయలు 85వేలు

ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం లో మూడు రోజుల పాటు జరిగిన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా దీక్షా స్వాములు సమర్పించిన ముడుపులను శ్రీ వల్లి సేవా సమితి సభ్యులు ఆదివారం విప్పి లెక్కించగా రూపాయలు 85వేల094 వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీకాంత రావు తెలిపారు.ఈ కార్యక్రమం లో పర్యవేక్షణాధికారిగా పి. రాజమౌళి,ఆలయ సూరింటెండెంట్ చంద్రశేఖర్,హరి హరనాథ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

ప్రజాపక్షం/ముత్తారం/ మంథని : పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని గద్దలపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు ఇండ్ల సది ఎద్దు మేత కోసం వెళ్లగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపడడంతోపాటు సబ్ స్టేషన్ సమీపంలో ఉండడంతో ఎద్దు మేత కుపోగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని రైతు రోదిస్తూ తెలిపారు. చనిపోయిన ఎద్దు విలువ దాదాపు రూ. 60.000 వేలు ఉంటుందని వాపోయాడు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ తూంబురపు తిరుపతి అధికారులను కోరారు.

## కుక్కలగూడూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కలగూడూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బోనాలతో ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవాల్లో కుక్కలగూడూర్ గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువకులకు వాలీబాల్ కిట్ అందజేత



ప్రజాపక్షం/గొల్లపల్లి : గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో యువకుల కు ఆదివారం మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్ వాలీబాల్ కిట్ ను అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ,క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు .క్రీడలు మానసికొల్లాసాన్ని ఇస్తాయన్నారు .యువకులు తమ ప్రతిభను క్రీడల ద్వారా పెంపొందించుకోవాలి .ఇందుకు తల్లిదండ్రులు కూడా పూర్తి మద్దతు ఇవ్వాలి అని కోరారు .రాబోయే రోజులలో మండల స్థాయి ,జిల్లాస్థాయి క్రీడల్లో రాణించి రాఘవపట్నం గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యువకులను కోరారు.ఈ కార్యక్రమంలో కాసారపు ప్రవీణ్ గౌడ్ ,డాక్టర్ తిరుపతి గౌడ్ ,మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి అందిస్తున్న సేవలకు వేణుగోపాల్ కు సెల్యూట్ కొట్టాల్సిందే..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** అతను సమాజ సేవను చేసేందుకు ఇంకో కొత్త బాధ్యతగా భావిస్తూ నిరాడంబరత చాటుకుంటున్నా సేవ మూర్తి చిన్న వయసు నుండి అయ్యప్ప స్వామి భగవంతుని సేవలో తరిస్తూ మానవ సేవే మాధవ సేవ,అనే సిద్ధాంతాన్ని గట్టిగా నమ్ముతూ ఆపదలో,కష్టాల్లో ఉన్న వారికి తన వంతుగా సహాయం అందిస్తూ సమాజ సేవలో ముందుంటున్నాడు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వేణుగోపాల్ తాను వెళ్లే దారిలో ఓ అంద వృద్ధురాలు నిత్యం ఎండ,వర్షం,చలిలో చెట్లనీడ కింద కాలం వెళ్ళదీస్తూ ఉండేది,వర్షాకాలం ప్రారంభమై వానలు పడుతున్నందున ఆ పెద్దమనిషికి వర్షం లో తడుస్తూ అక్కడే కాలం గడుపుతూ చలితో వణుకుతూ కనిపించింది.వర్షానికి ఇబ్బంది లేకుండా కార్పెట్‌తో నివాసం ఉండడానికి సహచర అయ్యప్ప స్వామి భక్తుడు విశాల్ సహాయంతో ఏర్పాటు చేశారు.అక్కడ ఉన్నవాళ్లు వీరి సేవలు చూసి పలువురు అభినందనలు తెలిపారు.

తపస్విలో ఘనంగా రాజ్యసభ సభ్యుడు కె.ఆర్.సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

# విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లిలోగల తపస్వి అనాథ ఆశ్రమంలో రాజ్యసభ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేత, ఎంపి, కె.ఆర్.సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని తపస్వి అనాథాశ్రమంలోని విద్యార్థులకు నోటుబుక్కులు. పెన్నులను బిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకుడు చేపూర్ మీసేవ షాహిద్ మాట్లాడుతూ కె.ఆర్.సురేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ రైతుల కోసం పార్లమెంటులో మాట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు. రైతులకు పసుపు బోర్డు ఏర్పాటు చేయాలనే విషయాన్ని ఒక రైతుబిడ్డగా సురేష్ రెడ్డి పార్లమెంటులో జిల్లా పసుపు రైతుల గురించి గళమెత్తిన విషయాన్ని గుర్తుచేశారు. నిజామాబాద్ రైల్వే సమస్యలపై కూడా అనేక సార్లు మాట్లాడిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పారు. జిల్లా అభివృద్ధికి సురేష్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నట్లు షాహిద్ తెలిపారు. భవిష్యత్తు రోజుల్లో కె.ఆర్.సురేష్ రెడ్డి ఇదే తరహాలో మరిన్ని జన్మదినోత్సవాలను జరుపుకోవాలని భగవంతుని కోరారు. బిఆర్ఎస్ నాయకులు అదిల్, నదీమ్, రిజ్వాన్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు వేడుకకు విఠల్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/బోధన్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలో ఈ నెల 27, 28, 29వ తేదిలలో నిర్వహించే మహానాడు 2025 వేడుకకు తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వర్ని మండలం టిడిపి పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి బి.విఠల్ కి ఆహ్వానం పంపినట్లు విఠల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి తరపున ఆహ్వానించినందుకు సంతోషం వ్యక్త పరిచారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/బోధన్:** స్థానిక ఎన్నికల్లో భాగంగా బోధన్ నియోజకవర్గ, బోధన్, సాలూర మండల బోధన్ టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షుడు పాషా మొహినోద్దీన్ ఆదివారం పట్టణంలోని అంకుటవర్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27 మంగళవారం నాడు షర్బతి కెనాల్ రోడ్డులో గల మహాలక్ష్మి మందిర్ కల్యాణ మండపంలో ఉదయం 10గంటలకు పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, యువ నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పీసీసీ డెలిగేట్ గంగ శంకర్, హరికాంత్ చారి, శరత్ రెడ్డి, దాము పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఎండి మనీర్ మృతి తీరని లోటు..

టి.యు.డబ్యూ(జెఐజెయు) జిల్లా అధ్యక్షుడు కొండూరు

రవీందర్,ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ మృతిపట్ల తీవ్రదిగ్రాంతిని వ్యక్తం చేసిన నిర్మల్ జిల్లా టియుడబ్యూల్ జేఐ జేయు జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య ప్రకటన విడుదల ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా,ప్రజా ఉద్యమకారుడిగా,సింగరేణి కార్మికులకు నాయకునిగా,తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ నాయకుడిగా మునీర్ పనిచేశారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్రపోషించాడు.అయన మరణం జర్నలిస్టు కమ్యూనిటీకి తీరని లోటు.మునీర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# ఆడేల్లి పోచమ్మ ఆలయన్ని దర్శించుకున్న తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలోని ప్రాముఖ్య ఆడేల్లి పోచమ్మ దేవాలయాన్ని తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మీరుగుకు ముందు ఆడేల్లి దేవాలయనికి వచ్చి మొక్కులు తీర్చు కుంటాం ఈ సంవత్సరం కూడ ఆడేల్లి దేవాలయ నికి వచ్చి నిర్మల్ జిల్లా రైతులు,ప్రజలు సుఖసంతోషల తో ఉండలని,ప్రతి సంవత్సరం పాడి పంటలు ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు.పోచమ్మ ఆలయంలో ఆడేల్లి చైర్మన్ సింగం భోజగౌడ్ ఆలయ ధర్మ కర్తలు కలిసి అన్వేష్‌రెడ్డి ధంపతులకు శాలువాతో సన్మానించారు.ఆయన వెంట మాజీ సారంగాపూర్ జిడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ అయిర నారాయణ రెడ్డి,సారంగాపూర్ మార్కెట్ డైరెక్టరు అహమద్ ముక్తరు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**ప్రజాపక్షం/మామడ :** మామడ మండల కేంద్రంలోని కొరటికల్ ప్రభుత్వ హైస్కూల్ లో 200607 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.ముందుగా ఉపాధ్యాయులకు విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పూర్వ విద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఒకే వేదిక వద్దకు చేరుకొని తమ చిన్ననాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఆటాపాటాలతో పిల్లా పాపలతో సంతోషంగా గడిపారు.పాఠశాలలో ఉపాధ్యాయులతో క్లాస్ రూమ్ లో చేసిన ముచ్చట్లు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పూర్వ విద్యార్థులు శ్రీకాంత్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

# మునీర్ మరణం సింగరేణికి తీరని లోటు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** మునీర్ ఆకస్మిక మరణం సింగరేణి కార్మిక వర్గానికి తీరని లోటని ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్‌వర్క్ (ఐడి జెఎన్) చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మంద జనార్ధన్, కోకన్వీనర్ ఎడ్ల సంజీవ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. అనారోగ్యంతో శనివారం రాత్రి మునీర్ ఆకస్మిక మరణం చెందారు. తెలంగాణ ఉద్యమకారునిగా అన్ని బాధ్యతలను ప్రేమతో, సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప నాయకుడు, అటువంటి నాయకుడు, మా మిత్రున్ని కోల్పోవటం భవిష్యత్తు సమాజానికి ఎనలేని నష. సింగరేణి జెఏసి కన్వీనర్‌గా పని చేశారు. ముఖ్యంగా సింగరేణి కార్మికవర్గానికి తీరని లోటు. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ సందర్భంగా ఐడిజెఎస్ రాష్ట్ర కమిటీ తరపున మునీర్ కుటుంబానికి సంతాపం తెలిపారు

# మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు పొడిగింపు



**ప్రజా పక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని బట్పల్లి చౌరస్తా వద్ద గల మున్నూరు కాపు సంఘ భవనంలో ఆదివారం అధ్యక్షులు కలికోట రమణయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మే 31వ తేదీ వరకు పొడిగించాలని నిర్ణయించారు. తొలుత ఈ నెలాఖరులో సభ్యత్వ నమోదు ముగించి, వచ్చే నెల జూన్‌లో ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించారు. అయితే, సభ్యత్వ నమోదు లక్ష్యం పూర్తి కాకపోవడంతో గడువును మరో వారం రోజులు పొడిగిస్తున్నట్లు అధ్యక్షులు కలికోట రమణయ్య ప్రకటించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్, అంగర తిరుపతి, లింగం రామయ్యా, పుప్పాల మల్లేష్, బొలిశెట్టి మహేష్, అడాప్ పెంటయ్య, గజ్జల వెంకటేష్, పెరక జలపతి, మేడిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీమన్న దేవునికి పూజలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** రాజుర గ్రామంలోని ఆదివాసి న్యాకపోడ్ సంఘ పెద్దలు,యువకులు మహిళలు తమ ఆరాధ్య దైవం భీమన్న పండుగ ఘనంగా నిర్వహించారు.భీమన్న దేవునికి పూజలు నిర్వహించి తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో భోజన్న,సతీష్,ముత్యం,రవి,అనిల్,అరుణ్,లక్ష్మణ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల ఆందోళనపై ప్రభుత్వం స్పందిచాలి..

బిజెపి మండల కో ఆర్డినేటర్ కాసారం శ్రీకాంత్..

**ప్రజాపక్షం/ముధోల్ :** ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు రైతులు పండించిన ధాన్యం నీళ్ల పాలవుతోందని ఆందోళన చెందుతున్న రైతుల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీజేపీ మండల కోఆర్డినేటర్ కాసారం శ్రీకాంత్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని కారేగాం గ్రామంలో కొనుగోలు కేంద్రాల వద్దనున్న రైతుల ధాన్యాన్ని ఆయన పరిశీలించారు.రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వందేనని అన్నారు.కొనుగోలు ప్రక్రియ తాత్సారం కాకుండా వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఊరటనివ్వాలని తెలిపారు.రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హిందూ సమితి చేయూత

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**సనాతన హిందూ సమితి 69 సేవ కార్యక్రమంలో భాగంగా వారు నగరానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచారు. ఆదివారం వరంగల్ కరీమాబాద్ ఉర్సు ప్రాంతానికి చెందిన అంకం ఉష, ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతానికి చెందిన గుండేటి లక్ష్మి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా సనాతన హిందూ సేవాసమితి వారికి లబ్ధి పొందిన నిరుపేద కుటుంబాలు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, కందికొండ మోహన్, అవునూరి కుమారస్వామి, పారిజాతం సంతోష్ కుమార్, దీకొండ అమర్నాథ్, బడుగు రాము, వల్లాల రాకేష్, ఆడెపు రాకేష్, బైరి శెట్టి కార్తీక్, అవునూరి రాజు మేకల శశి కాంత్, పడకంటి రాంచందర్ పాల్గొన్నారు.

## కాటారం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**ప్రజాపక్షం/కాటారం;**మండలంలోని నస్తూరు పల్లి గ్రామ సమీపంలో 353 నేషనల్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఆదివారం మద్యాహ్నం ఎదురెదురుగా వస్తున్న కార్లు ఢీకొనడంతో మహిళ మృతి చెందింది.పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు హైదరాబాద్ నుండి కాళేశ్వరం వైపు వెళ్తున్న కారు,వరంగల్ కు సంబంధించిన మరో కారు పుష్కరాలకు వెళ్లి వస్తూ ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఘోర ఏర్పడింది.దీంతో హైదరాబాద్ కు చెందిన లలిత 55 మృతి చెందింది.పలువురికి తీవ్ర గాయాలయ్యాయి,వెటనే పోలీసులు తీవ్రంగా గాయాలపాలైన వారిని 108 అంబులెన్స్‌లో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించారు.సుపత్రికి తరలించే క్రమంలో లలిత మృతి చెందింది.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి సహాయక చర్యల్లో పాల్గొన్న ఎస్సై అభినవ్,పోలీసు సిబ్బంది,కాంగ్రేస్ నాయకులు పంతకాని సమ్మయ్య,నాయిన శ్రీనివాస్,చీమల సందీప్,రాజులను పలువురు అభినందించారు.

## కోటగుళ్లలో పూజలు నిర్వహించిన స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ ఏం సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, కోటగుళ్లను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ శిర్ప సంపద ఎంతో అద్భుతమని కొనియాడారు.

## ఉద్యమకారుల ఆకాంక్ష నెరవేరడానికి సిఎం దృష్టికి తీసుకువెళుతా

### ఎమ్మెల్సీ ఆమీర్ ఆలీ ఖాన్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రం ఏర్పాటుకోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష నెరవేర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్సీ ఆమీర్ ఆలీఖాన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని శుభం గార్డెన్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆవేధన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమీర్ అలీ ఖాన్‌తోపాటు తెలంగాణ ఉద్యమకారుడు, క్రాంతిదళ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగంరెడ్డి పృథ్వి రాజ్, జర్నలిస్టు, తెలంగాణ విఠల్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. అనంతరం విఠల్ మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్ష నెరవేరాలంటే మరో ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంతం ఉద్యమాలకు చరిత్ర గల ప్రాంతమన్నారు. ఈ సదస్సులో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి, డాక్టర్ కల్నల్ బిక్షపతి, ప్రపుల్ రెడ్డి, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులు

### పరిశీలించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో చేపడుతున్న మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, నాయకులు, రైతులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే చెరువు పరిసర ప్రాంతాల్లో నడుచుకుంటూ పనులను వివరంగా తనిఖీ చేస్తూ కాంట్రాక్టర్లతో నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక తొర్రూరు పట్టణానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, ప్రధానంగా భూగర్భ జలాల మట్టానికి ఇది ఎంతో దోహపడుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువు పరిసర గ్రామాలకు సాగునీటి వనరులు పెరగనున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ జరుగుతోందని, వాటి వల్ల నీటి నల్వ సామర్థ్యం పెరిగి రైతులు ఎంతో లాభపడుతున్నారని చెప్పారు. ఈ మినీ ట్యాంక్ బండ్‌ద్వారా గ్రామస్తులకు, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుందని అన్నారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పాలకుర్తి ని యోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. చెరువుల అభివృద్ధి ద్వారా గ్రా మీణ ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని అ న్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికే ఆదర్శం బాబా సాహెబ్ అంబేద్కర్

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రపంచ దేశాలకు అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా స్ఫూర్తి కలిగించారని ఆయన జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శమని మాజీ జెడ్‌పిటిసి, బిఆర్ఎస్ నేత మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మడిపెల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.అంకూస్, సీనియర్ నాయకుడు , గ్రామ ఇన్‌చార్జ్ మెకానిక్ రాజులతో కలిసి మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కుల మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రచించారని, ప్రతీ ఒక్కరు ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకోవాలన్నారు. ఇటీవల దేశంలో దళితుల హక్కులపై అనేక కోణాల్లో దాడి జరుగుతుందని అన్నారు. గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**ప్రజాపక్షం/తొర్రూరు :** ఇరవై ఏండ్ల క్రితం ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో సాహితి హైస్కూల్‌లో చదువుకున్న 2005 2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం తొర్రూరులోని స్థానిక సేయింట్ సావియో స్కూల్‌లో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత 15 రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కమలాపూర్:**30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 19951996 విద్యా సంవత్సరం కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న ఆనాటి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని కమలాపూర్ మండల కేంద్రంలోని లక్ష్మి గణపతి ఫంక్షన్ హాల్ లో నందు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుఖదేవ్, రాం భాస్కర్ రాజు, రాజమౌళి, నారాయణ, శ్రీనివాస్ రావు, డేవిడ్, ఎడ్వర్డ్ ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. విద్య బోధనలు అందించిన నాటి ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి వారి జీవన శైలి విధానాన్ని ఆత్మీయంగా పంచుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మందిని ఆకట్టుకున్నారు. గురువులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని పొందేందుకు మరింత కృషి చేయాలని నాటి విద్యార్థులకు సూచించారు. నాగూర్ల సంపత్, కనుకుంట్ల శ్రీనివాస్, మాట్ల కుమారస్వామి, మిట్టపల్లి కిరణ్, పలువురు కార్యక్రమం విజయవంతం చేసేందుకు గాను తోటి విద్యార్థులు అభినందించారు.

## మైనార్టీల అభివృద్ధే లక్ష్యం

### ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మైనార్టీల అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ అన్నారు. ఆదివారం జిల్లాలోని పాలకుర్తికి వెళ్తున్న అమీర్ అలీ ఖాన్‌ను కాంగ్రెస్ టిపిసిసి మైనార్టి డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్, సీనియర్ నాయకులు, న్యాయవాది జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానంచారు. అనంతరం అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో దశలవారీగా లక్ష మంది మైనార్టి యువకులకు ఆర్థికంగా చేయూతనివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లుతెలిపారు.కార్యక్రమంలోనాయకులు,తదితరులుపాల్గొన్నా రు.

## ఎక్కువ సేవలు సమాజానికి అందించాలంటే ఎక్కువ సభ్యులుండాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** సమాజంలోని అవసరార్థులకు ఎక్కువ సంఖ్యలో సేవలు అందించాలంటే తదనుగుణంగా సభ్యుల సంఖ్య ఉండాలని అందుకోసం ప్రతి లయన్ క్లబ్ సభ్యులను పెంచడం అనివార్యంగా భావించాలని లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ కె చంద్రశేఖర్ ఆర్య అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక విజయ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన 7 అండ్ 8 రీజియన్ల క్లబ్ సారథుల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్లు రామిని శ్రీనివాసులు, చంద్రగిరి శ్రీనివాస్,మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు, పూర్వ జిల్లా గవర్నర్‌లు డి లవకుమార్‌రెడ్డి, కన్నా పరుశరాములు, గ్యాట్ విస్తరణ కోఆర్డినేటర్ లయన్, ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ సుధాకర్‌రెడ్డి, హరికిషన్‌రెడ్డి, లయన్ బాధ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర లేక పొగాకుకు నిప్పంటించిన రైతులు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కుర్చపల్లితోపాటు రాఘవాపూర్ గ్రామనికి చెందిన రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పొగాకు పంటకు సరియైన గిట్టుబాటు ధర లేక హనుమకొండహైధరాబాద్ (ఎన్.హెచ్ 163) జాతీయ రహదారిపై రాఘవాపూర్ బస్టాండ్ వద్ద పొగాకును రోడ్డుపై వేసి బస్టాండ్ వద్ద పొగాకును రోడ్డుపై వేసి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పొగాకును తగలబెట్టి సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం పొగాకు రైతుల పట్ల వెంటనే స్పందించి పొగాకు రైతులకు క్వింటాల్‌కు కనీసం రూ.15వేల గిట్టుబాటు ధర కల్పించి పొగాకు రైతులను ఆదుకోవాలని సీపీఐ పార్టి జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సాదం అశోక్, రాజు, మల్లేష్, నరేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తున్న పాలకులు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన సీపీఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు సామాన్యులకు గుదిబండలా మారాయని, సంఘటితంగా ఉద్యమించడం ద్వారా హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య చందు నాయక్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, విజయేందర్, ఎల్లయ్య, అశోక్, నర్సింహులు, రాములు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

**ప్రజాపక్షం/కమలాపూర్:**శంభునిపల్లి గ్రామానికి చెందిన జనగాని సుభాష్(45) అనే గీత కార్మికుడు తాటి చెట్టు మీది నుంచి పడి మృతి చెందారు. ఈనెల 20 సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారి కింద పడి తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. మృతునికి భార్య, కొడుకు ఉన్నారు.

# మోదీపాలన దేశానికి అత్యంత ప్రమాదకరం

## సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



**ప్రజాపక్షం/మరిపెడ:**నియంత పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ దేశానికి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యారని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మరిపెడ పట్టణంలోని కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో ఐదు రోజులపాటు జరుగనున్న సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ముందుగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు జోహార్లు అర్పించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరయ్య అధ్యక్షతన జరిగిన సభలో సాదుల శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశ సౌభ్రాతృత్వ అధికారాన్ని నియంతృత్వంగా ప్రధాని నరేంద్రమోడీ వాడుకుంటున్నారని విమర్శించారు. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ కనుసైగల్లో దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉధృత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య ఫాసిజంను అడ్డుపెట్టకుని ఎన్నికలు, పార్లమెంట్ వ్యవస్థలో మత ఉన్మాదాన్ని రెచ్చగొగుతున్నారని ఆయన విమర్శించారు. పాకిస్తాన్ యుద్ధ చేయడం హిందు వాదులు మోడీని బలపరిచినప్పటికీ చివరికి అమెరికా అధ్యక్షులు ట్రంప్ చెప్పాకే మోడీ యుద్ధ ఆపారన్నారు. కేంద్ర హోం మంత్రి 2026 మార్చి 31నాటికి మావోయిస్టులను లేకుండా అంతమొందిస్తామని డెడ్‌లైన్ పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. తెలంగాణలో సంక్షోభంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అక్క, తమ్ముడు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని ఆ లెటర్‌ను ముందు పెట్టి కుటుంబ పాలనలో పోగు చేసుకున్న సంపాదన బయటకు రాకుండా నాటకం ఆడుతున్నారని సాదుల శ్రీనివాస్ ఆరోపించారు. వ్యక్తిగత విమర్శలతో రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించవద్దని ఆయన బిఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న,ఆకులరాజు, కుంట ఉపేందర్, మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూధన్, బానాల రాజన్న, జిన్నా లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యనభ్యసించిన 200001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత వారందరు ఒక దగ్గరకు చేరి ఆనాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వారు ఆనాటి గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలకు రూ.18వేల విలువగల బీరువాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్, మాశెట్టి సందీప్, జంగా వీరకుమార్, కొయ్యడ రాజు, సంతోష్, రాజు, ప్రేమ్‌కుమార్, టి రాజు, తాటి శీను, చిరంజీవి, చిన్నయ్య, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# గోక రామస్వామికి ఘన సన్మానం



**ప్రజాపక్షం / నర్సంపేట :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమలాపురంలో కోనసీమ చిత్ర చిత్రకళ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన చిత్రకళ మిత్ర అవార్డు పొందిన నర్సంపేట వాస్తవ్యులు గోక రామస్వామిని గవర్నర్ ఎలెక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ 303, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో సేవను అందిస్తూ, చిత్రకళ ప్రదర్శనలో అవార్డు పొందిన నర్సంపేట వాస్తవ్యులు గోక రామస్వామి ప్రతిభను గుర్తించి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించి అభినందనలు తెలిపారు. చిత్రకళ మిత్ర అవార్డు గ్రహీత గోక రామస్వామి మాట్లాడుతూ నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని ప్రశంసిస్తూ, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సన్మానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లూరి స్వామి గౌడ్, పైడయ్య, అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, సహాయ కార్యదర్శి పవిత్రన్ , పృధ్వీరాజ్, బిక్షపతి, పూల్ సింగ్, కోదాటి మోహన్, చంద్రమౌళి, అశోక్, ప్రభాకర్, గోక వినోద్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ర్యాంకర్లను సన్మానించిన హతి రామ్ సేవా సంస్థ



**ప్రజాపక్షం/నెక్కొండ;**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గొల్లకొండ గ్రామానికి చెందిన 13 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఎంసెట్ పరీక్షలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులను గ్రామానికి చెందిన హాథిరాం సేవా సంస్థ, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మాంకుడోతు గోపీనాథ్ హాథిరాం సేవా సంస్థ అధ్యక్షులు భూక్యా మోహన్, భూక్యా జనార్దన్, పోలీస్ కానిస్టేబుల్ సపవవత్ అమ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లను వందకు వందశాతం మన లంబాడీలు వినియోగించుకొని విద్యారంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మన సామాజిక వర్గాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందని, వారు విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# నియోజకవర్గ రైతులను హరిగోస పెడుతున్న అధికారులు

## మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్



**ప్రజాపక్షం / నర్సంపేట :** అన్ని వసతులు ఉన్నప్పటికీ నర్సంపేట నియోజకవర్గ రైతులను అధికారులు, ప్రజాప్రతినిధులు హరిగోస పెడుతున్నరని మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భాంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం అన్ని మండలలలో మండలానికి ఒక్కంటికి 5వేల మెట్రిక్ టన్నుల గోదాములను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీసుకురావడం జరిగిందన్నారు. గోదాంలు వినియోగంలో ఉన్నప్పటికిని ఇప్పటి ప్రభుత్వం , అధికారులు గోదాములను రైతులకు కేటాయించ లేదన్నారు. నిన్నటి వరకు గోదాములలో ఒక్క బస్తా దిగలేదని, ఒక్క గోదాంను కూడా కేటాయించలేదాన్నారు. నియోజకవర్గంలో ప్రైవేటు గోదామాలు 60వేల మెట్రిక్ టన్నులు ఎస్‌డబ్యూలుసి ఇరవై వేల మెట్రిక్ టన్నులు, ప్రభుత్వ గోదాములు 49వేల మెట్రిక్ టన్నులు మొత్తం సుమారుగా లక్ష ఇరవై తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు దాన్యం నిల్వ చేసి గోదాములు నియోజకవర్గంలో ఉన్నాయన్నారు. రైతుల గోస డిఎం, సివిల్ సప్లై, డి సిఒ, డి ఎస్ సిఒ, డిఎంఒ మార్కెటింగ్ శాఖ, జాయింట్ కలెక్టర్, ఎంఎల్ఏకు కనబడుటలేదాఅని ప్రశ్నించారు.

# పెద్దికి పార్టీ నుండి అరుదైన గౌరవం

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి భారత రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు అమెరికాలోని డల్లాస్ నగరంలో జూన్ 1న జరిగే బిఆర్ఎస్ ప్లీనరీ సమావేశాలకు ఆహ్వానం అందింది. దీంతో నెక్కొండ మండలంలోని పార్టీ శ్రేణులు ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డికి సబ్జెక్ట్ నాలెడ్జి ఉందని మొన్న జరిగిన రాష్ట్రస్థాయి భారత రాష్ట్ర సమితి రజోత్సవ సమావేశాన్ని వరంగల్ లో తను తన శక్తితో విజయవంతం చేశారని, స్వయానా పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావే తెలపడంతో అతని సమర్థత ఏంటో మరో మారు రుజువైనట్టు అయిందని, పార్టీ వర్గాలు నెక్కొండ మండల పార్టీ అధ్యక్షుడు సంఘాని సూరయ్య, ప్రముఖ న్యాయవాది ఎస్కే అబ్దుల్ నబీ, మారం రాము, తాటిపల్లి శివకుమార్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఈదునూరి యాకయ్య, తదితరులు అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం / వరంగల్ టౌన్ :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ బొమ్మల గుడి జంక్షన్ లోని సరస్వతి ఉన్నత పాఠశాలలో 1999 2000 పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యా పాఠాలు నేర్పిన గురువులు ప్రభాకర్ రెడ్డి, అశోక్, ప్రీతి, సుగుణ, ఉప్పలయ్య, మధుసూదన్, లక్ష్మి.స్వరూప రాణి, శివ నాగ కుమార్, సుభాష్ లను ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్ర బృందం ఎంతో ఆనందంగా ఆత్మీయంగా అందరినీ పలకరించుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీణవంక కిరణ్ కుమార్, రవ్వల ప్రభాకర్, శ్రీపాద శ్యాంసుందర్, డి కవిత, పి కౌసల్య, కృష్ణవేణి, వి స్వప్న, ప్రవీణ్, శ్రీలత, కే విజయలక్ష్మి , రాజేష్, సురేష్, నాగరాజు, రత్నాకర్, రామకృష్ణ, డి స్వప్న, స్వప్న కుమారి, స్వాతి, అనిల్, సంతోష్, శివయ్య, పద్మ, వాసవి, స్వాతి,శ్రీనివాస్, నవత, టి రజిత, టి స్వప్న, శ్రీదేవి, రజిని నాగమణి, సుజాత, సుమలత, సమతా భావన, స్కూలు అటెండర్ పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై జెర్సీ ఆవు మృతి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన బత్తిని అనిల్ జెర్సీ ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు అనిల్ కథనం ప్రకారం జెర్సీ ఆవును మేత మేపేందుకు తీసుకెళ్లడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి చనిపోయిందన్నారు. సుమారు దాని విలువ రూ.1లక్ష 30వేలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు అనిల్ కోరారు.

# రాజు అనారోగ్యంతో మృతి..కాంగ్రెస్ నాయకుల నివాళి



**ప్రజాపక్షం/లింగాలఘనపురం;**మండలంలోని నాగారం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి, ఎర్ర రాజు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. సమాచారాన్ని తెలుసుకొని కాంగ్రెస్ నాయకులు, రాజు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, సంతాపం తెలిపారు. అతని కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజు మృతి చెందడం, పార్టీకి తీరని లోటు అని, పార్టీ కార్యక్రమంలో చురుకుగా పని చేసేవాడని, వారి కుటుంబానికి పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కొల్లూరి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి, కీసర దిలీప్ రెడ్డి, పార్టీ మాజీ సర్పంచ్, బొల్ల భాస్కర్, నాయకులు చీటకూర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సోమేశ్వర స్వామి మాస కళ్యాణం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మాసశివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో ఆదివారం చండికాసమేత శ్రీసోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కళ్యాణంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒమోహన్‌బాబు, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మడిపెల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మడిపెల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరాజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ అందించిన బాటలోనే మనం నడవాలన్నారు. అంబేద్కర్ చూపించిన దారిలో నడిచినప్పుడే సమాజంలో నిజమైన సమానత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రతీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఉండేలా చేయడం ద్వారా యువతలో చైతన్యం పెరుగుతుందన్నారు. గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఝాన్సీరాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అణచివేత, చిన్న చూపునకు గురైన అంబేద్కర్ ప్రపంచం దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారని అన్నారు. ఏవర్గమైన అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఈదేశంలో ప్రతీ వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

**ప్రజాపక్షం/అక్కన్నపేట:** శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు..మహిళల పారవశ్యం మధ్య ఆదివారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని పురవీధుల నుంచి ముదిరాజులు,ఇతర మహిళలు పెద్దమ్మతల్లి ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల్లో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి.గ్రామస్థులు ఆడబిడ్డలకు కొత్త దుస్తులు పెట్టి ఒడి బియ్యం పోశారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై విజయభాస్కర్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అక్కన్నపేట,గొల్లకుంట ముదిరాజు కుల సంఘం పాలకవర్గ సభ్యులు,కులస్థులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగ, జనుము విత్తనాలు



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**మెదక్ జిల్లాలో రైతులకు జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి వినయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలపై జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, మెదక్ జిల్లాకు 15 వేల క్వింటాల జనము, 30, వేల క్వింటాల జీలుగు విత్తనాలకు సరఫరాకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అన్నారు. ప్రస్తుతం మెదక్ జిల్లాకు 15 వందల క్వింటాల జనము, 05 వేల క్వింటాల జీలుగు విత్తనాలు ప్రభుత్వం తరపున అందుబాటులో ఉంచామన్నారు. వరి నాట్లు ఎక్కడైతే ముందు జరుగుతాయో ఆ మండలాల్లో ప్రాథమిక సహకార సంఘాలు, రైతు ఆగ్రోస్ కేంద్రాల వద్ద పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మిగతా మండలాలకు నాలుగు రోజుల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. నేలకు, పంటకు మేలు చేసే పచ్చిరొట్ట ఎరువును తయారు చేసేందుకు ప్రభుత్వం జీలుగ విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందజేస్తూ వస్తున్నది. పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు ఉన్న రైతుకు మాత్రం 50 శాతం వరకు సబ్సిడీపై అందుతుందన్నారు. రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంచే దిశగా పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వినయ్ తెలియజేశారు.

## ఆత్మీయ సమ్మేళనానికి వేదికగా హైస్కూల్

అపూర్వ కలయిక

ఇరవై ఐదు ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు




**ప్రజాపక్షం/కొల్చారం:**చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి చేష్టలు, కల్మషం లేని స్నేహం ఇరవై ఐదు ఏళ్ల ఎడబాటు తరువాత ఒక్కటైంది. పదో తరగతిలో విడిపోయిన బాల్య మిత్రుల అపూర్వ కలయికకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదిక అయింది. మండల కేందర్ం కొల్చారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999–2000 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం చదువుకున్న చోటే హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల కిందట విడిపోయి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒక చోటకు చేరుకొని చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకుని కుటుంబ పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని, ఆనాటి అనుభూతులు మర్చిపోలేనివని పలువురు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఉపాధ్యాయులు జగదీష్ చంద్ర, సంగమేశ్వర్, రాంచంద్రశర్మ, ప్రకాశం, మహేందర్, నాగరాజు గౌడ్, రమేష్ కుమార్, అటెండర్ లక్ష్మమ్మ లను శాలువా లతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు లక్ష్మీనారాయణ, వాసుదేవరావు, అనిల్, పోచయ్య, నర్సింలు, గజిని, రమేష్, పోచయ్య, విద్యాసాగర్, చందర్, నవనీత, అనిత, విమోచన, విజయ్ కుమార్, యాదగిరి, మంజుల, రియాజ్, మహబూబ్, సునీత, శేఖర్, భాస్కర్, శ్రవణ్, వెంకటేశం నర్సింలు, శ్రీనివాస్, దన్ రాజ్, రాజు, శేఖర్, ప్రభాకర్ రమేష్ కృష్ణ శ్రీనివాస్ రాములు శ్రవణ్ పాల్గొన్నారు.



## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేత



**ప్రజాపక్షం/గజ్వేల్:** వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆదివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ కు గ్రామ యువకులు వినతి పత్రం అందజేశారు. గతంలో నడిపించిన విధంగానే బస్సు రూట్ వేయాలని పేర్కొంటూ సంగారెడ్డి వెళ్లే బస్సులు నెంటూర్ మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామస్తుల ఇబ్బందులు, అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే బస్సులు ప్రారంభించాలని వివరించారు.

ఈ కార్యక్రమంలో యువకులు రంగు ప్రదీప్ గౌడ్, ఎర్రవల్లి మధు గౌడ్, కిచ్చుగారి పాండు, ఎర్రవల్లి భాను గౌడ్, ఎలగందుల నవీన్, బన్నీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో పద్మశాలి సమాజం ఎన్నికలు ప్రశాంతం

2221 సభ్యులు ఓటు హక్కు వినియోగం- 60.84 పోలింగ్ నమోదు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో పద్మశాలి సమాజం ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని పద్మశాలి సమాజంలో 3650 మంది ఓటర్లు ఉండగా, 2221 మంది తమ ఓటు హక్కును 60.84 శాతం వినియోగించుకున్నారు. పద్మశాలి సమాజం అధ్యక్షులుగా కాముని రాజేశం. చేర్యాల మల్లికార్జున్, లగిశెట్టి నర్సింలు పోటీపడ్డారు. ఎన్నికలు స్థానిక మార్కేండేయ దేవాలయంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించారు. కాముని రాజేశం, చేర్యాల రాజేశం ప్యానెళ్లకు చెందిన అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. ఇద్దరి మధ్య రసవత్తరమైన పోటీ జరిగినట్లు ప్రచారం జరుగుతుంది. ఎన్నికల పోలింగ్ సమయం ముగిసిన ఆనంతరం బ్యాలెట్ బాక్స్‌లను సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి మామిడాల గౌరి మోహన్, సహాయ ఎన్నికల అధికారి చిప్ప ప్రభాకర్‌లు తెలిపారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు కసూర్తి సతీష్, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్‌లు పర్యావేక్షించారు.

### నేడు ఎన్నికల కౌంటింగ్

పద్మశాలి సమాజం ఎన్నికల కౌంటింగ్ ఈనెల 26న సోమవారం మార్కేండేయ దేవాలయంలో ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుందని ఎన్నికల అధికారి గౌరి మోహన్. సహాయ ఎన్నికల అధికారి చిప్ప ప్రభాకర్‌లు తెలిపారు. ఓట్ల లెక్కింపు ఆనంతరం విజేతలకు ప్రకటిం ప్రమాణ స్వీకరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## భద్రాచల తలంబ్రాలు అందుకున్న చైర్మన్ బల్లి శ్రీనివాస్



**ప్రజాపక్షం/గజ్వేల్:** భద్రాచల రామయ్య కళ్యాణ ముత్యాల తలంబ్రాలు, శేషవస్త్రలను ఆదివారం అంగడికిష్టాపూర్ శ్రీ ఉమామహేశ్వర క్షేత్ర చైర్మన్ బల్లి శ్రీనివాస్ దంపతులకు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాచల రామయ్య కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందించగా, తిరిగి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు మా ఇంటికే చేరడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తున్న రామకోటి రామరాజు సంకల్పం గొప్పదనీ, అదే స్ఫూర్తిని ఆయన కొనసాగించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా బిసిసెల్ మండలాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షులు జి.శ్రీనివాస్‌గౌడ్ జన్మధిన వేడుకలు ఆదివారం శివ్వంపేటలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, ఆయన మిత్రులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డురవి, గౌరవాధ్యక్షులు ఇసుగారి మల్లేశ్, పెద్దగౌని నటరాజ్ గౌడ్, బాసంపల్లి పోచాగౌడ్, బుర్ర మహేశ్‌గౌడ్, తూము కృష్ణారావు, ములుగు నాగేశ్వర్‌రావు, కన్నారం దుర్గేశ్, రాంచందర్‌గౌడ్, కొత్తపేట వెంకటేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.